టైపు .చేస్తున్న వాడినల్లా ఆగిపోయాను.

ఎందు కలా ఆగిపోయాను? ఏం జరిగింది?

ఏదో జరిగింది. అంతవరకు మాత్రం చెప్పగలను, లేకపోతే అంత దీక్షగా టైప్ చేస్తున్న నేను ఇలా ఆగిపోవటం ఏమిటి?

నా ఎదురుగా మా కొలీగ్ వెంకటేశ్వర్రావు ఉన్నాడు. మిగతా వారందరూ సెలవు. ఆఫీసులో ఓ రకంగా నిశ్శబ్దం ఆవరించుకొని ఉంది. అతను కదిలిస్తే ఏమంటాడో నాకు తెలును.

"ఏం బ్రదర్ కలలు కూడు పెడతాయా?" అన్నాడు చాలాసార్లు.

అతను నన్ను ఉద్దేశించే అనటం. ఎందువల్ల నేను అతని కలా కనిపిస్తానో నా కయితే తెలియదు.

నేను నా శక్తు లన్నింటినీ కూడదీసుకున్నాను.

నన్ను దృష్టి మరల్చిన దేదో నా చుట్టువక్కలే ఉంది...

కొద్ది క్షణాల తర్వాత మెల్లగా నా చెవుల్ని తాకింది.

నన్నటి ప్రకంపన...

గాలి మోసుకొస్తున్న తరంగం...

ఒక్కసారిగా ఆ పేపర్లన్నీ విసిరేసి మైదానాల్లోకి పరిగెత్తుకుపోవా లనిపించింది. మే మందరం ఆకాశంలోకి ఎదిగిపోయిన చెట్టు కొమ్మల నడుమ కూర్చున్నప్పుడు రివ్వున వీచే గాలిలోని వింత పరిమళమూ, అద్భుతమైన అంతు తెలియని శబ్దపు సోయగం మరలా పిలుస్తున్నాయి.

ఎక్కడో ఏ తీగల మీదనో మూర్ఛనలు పోయి... సంగీతం... సంగీతం... 'దశాబ్దాల తరబడి దిక్కు లన్నింటా, ఊర్లమీదా విసిరివేయబడ్డ మిత్రు లంతా అమాంతం పరుగులు పెడుతూ వస్తున్న దృశ్యం...

"పదండి పోదాం... మన మైదానాల నిండా ఇసుక గుట్ట లలానే ఉన్నాయి. వాటి నిండా రంగు రంగుల గువ్వ లున్నాయి. మన ఆకుపచ్చని చెట్ల నిండా పిట్ట లున్నాయి. వాటి నోటిలో పాట లున్నాయి. పదండి పోదాం... పాటలు విందాం..."

వెంకటేశ్వరరావు నాకేసి చూస్తున్నాడు.

ఏమి టీ మనిషి అలా చూస్తా డేమిటి? తన కేమీ వినిపించటం లేదా? ఇంతకీ తనే ప్రపంచంలో ఉన్నట్లు... డబ్బులు... డబ్బులేనా? అయినా అతని కా సమస్యతో ప నేముంది?

అవును మరి అప్పులు... ఎటు చూసినా అప్పులు ఇచ్చినవారు... వా రందరూ తిరిగి ఇస్తారా... ఇచ్చినవి గుడ్లు పెడతాయా? ఇంకా ఇంకా ఏమేం చేయాలి... అందుకే కాబోలు ఎప్పుడూ నిశ్శబ్దంలోనే ఉంటాడు.

అదే పాట...

అలాంటిదే... సాయం సమయంలో అందరూ కూర్చుని తాము విన్న కథలకు మరింతగా రంగులు పూసి, అతిశయోక్తులు అద్ది ఒకరి కొకరు వినిపించుకునే వేళ... ఇలానే లేచి... ఆ శబ్దం వచ్చిన దిక్కు కేసి మంత్రించిన మానవుడిలా నడిచి పోవటం...

ఏమాత్రం హంగామా ఉండదు.

ఏ పరికరాల తోడూ ఉండదు. అయినా సరే కదిలిస్తుంది. ముందుకు నడిపిస్తుంది. నా మిత్రుడికి సంగీత పరిజ్ఞానం కూడా ఉంది. ముఖ్యంగా గిటార్ సృష్టించే సంచలనం గురించి ఆధునికంగానే వర్ణిస్తాడు. నాకూ చాలా సమయాల్లో



# ఏకతారా

● పి. చంద్రశేఖర అజాద్ ●

అంతులేని ఆనందం కలిగించిం దా పరికరం.

అయినా సరే...

ఆ అమ్మాయి...

నెత్తిమీద తట్టతో...

దా న్నిండా సంగీత ప్రపంచాన్ని మోస్తూ...

తన చేతుల్లో...


తీగల్లో...

పెదవుల్లో...

కళ్లల్లో...


సజీవ సంగీత ప్రవాహాలు కురిపిస్తూ...

"ఒరేయ్ మన చంద్రంగాడు అలా అలా వెళ్లిపోతాడేమో... ఆ అమ్మాయి అలా సంగీతం వినిపిస్తుంటే మన ఊరు దాటి... వీధులూ, డొంకలూ, చెట్లూ, చేలూ దాటి అలా వెళ్లిపోతాడేమో!"




అవును. వెళ్లాను. వెతుక్కుంటూ వెళ్లాను. ఆ దేవతని వెతుక్కుంటూ... ఆ అమృతపు సొనల కోసం పరుగులు తీశాను...

ఊరికి చివర... మట్టిని గోడగా చేసి... ఆకుల్ని పందిరిగా వేసి... కుక్కిమంచంలో పడుకున్న మునలి తాత నోటినుండి సంగీతం... వారంతా ఆకులతో, నారతో, మట్టితో సంగీతం సృష్టిస్తున్నారు.




అప్పుడూ... ఇప్పుడూ...

నాకు సంగీతం గురించి తెలియదు.

నాకు తెలిసిం దల్లా వారు ఊపిరి లూదుతున్నారు.

నేను ఆమెను చూశాను.

మట్టి పాత్రలో నీళ్లు బయటకు విసిరేస్తోంది.

నాకు అక్కడే అలానే కూర్చుని... తిరిగి ఆ అమ్మాయి వెనకాల ఊ ర్లన్నీ చుట్టి రావా లనిపించింది.

ఎవరు నేర్పా రీ పాటలు? అసలు ఏం పాట లివి? ఒక్కసారిగా సంవత్సరాలన్ని ఈ సంగీత ప్రవాహంలో కరిగిపోవటం ఎందుకు? ఎలా సాధ్యం?

దగ్గరగా...

చాలా దగ్గరగా...

అవును...

అలాంటిదే...

ఆ సంగీతమే...

పరిగెత్తుకుంటూ వెళ్లాను.

నాకేసి నా మిత్రుడు చిత్రంగా చూస్తున్నాడు.

బయట...

నెత్తిమీద సంగీత ప్రపంచాన్ని మోస్తూ...

ఓ ముసలతను...

'ఏక్‌తారా' మీటుతూ!

"ఇలా రా బాబూ!" పిలిచాను.

అతను వచ్చాడు.

"నా కో పాట వినిపించవూ..."

అతని పెదవులు విచ్చుకున్నాయి.

"రా... తట్ట దించుకుందువి గాని... కొంచెంసేపు ఆగి వెళ్దువుగానీ" పిలిచాను.

అతను వచ్చాడు. మెల్లగా తట్ట దించుకున్నాడు.

"మంచినీళ్లు తీసుకుంటావా?"

"ఇప్పించండి బాబుగారూ!"

నేను పరుగున వెళ్లి రెండు గ్లాసుల్లో మంచినీళ్లు అందించాను.

ఆ కళ్ల నిండా కృతజ్ఞత!

"ఎందుకయ్యా బాబూ! దశాబ్దాల తరబడి నేనే మీకు కృతజ్ఞుడిగా ఉండాలి. నీకు తెలియదు. చెబితే ఈ సభ్య ప్రపంచం నవ్వుకుంటుంది. చిన్నతనంలో నా కేమనిపించేదో తెలుసా?

"మీతోపాటు కొండలూ, కోనలూ తిరిగి వెదురు పొదలనుండీ... తాటి ఆకులనుండీ ప్రకృతి ఉచితంగా అందించే వాటన్నింటిలోనూ శ్రమనూ, కళనూ నింపి ఈ ప్రపంచానికి అందించాలని.

"నేను మామూలు మనిషిని. అందుకే అప్పు డప్పుడూ మిమ్మల్ని తలుచుకొని, మీ వెంట పరుగులు తీసే బాల్యం గుర్తొచ్చి... అంతులేని ఆనందం అనుభవిస్తుంటాను.

"మీ పాట ఎంత మధురంగా ఉంటుందో - మీ బతుకులు అంత బీభత్సంగా ఉంటాయని నాకు తెలును. అయినా మిమ్మల్ని ఈ సంగీతాన్ని నమ్ముకోమని చెప్పిం దెవరు?" అనుకున్నాను.

"ను వ్వుండు. నేను టీ పంపమని చెప్పి వస్తా."



## సినిమా చూసిందే

"నిన్న ఆఫీసు నుంచి ఇంటికి వెళ్తోన్న దారిలో మా ఆవిడ ఎవరితోనో మాట్లాడుతోంది" అని రవి చెప్పాడు కొలీగ్ రాజుతో.

"మరి నీ కనుమానం వేయలేదా?" అడిగాడు రాజు.

"అనుమానంతోనే వారిని చాలా దూరం వెంబడించాను. వాళ్లు సినిమా థియేటర్‌లోకి పోయారు. నేను వెనుదిరిగా!"

ఆశ్చర్యంగా రాజు "ఎందుకని?" ప్రశ్నించాడు.

"ఆ సినిమా నేను ఇంతకుమునుపే చూశాను కాబట్టి!"

గజ్జెల కనకరాజు [గోనేపల్లి]

బయటకు పరిగెత్తి టీ స్టాల్లో చెప్పేసి వచ్చా...

తను మాట్లాడుతున్నాడు...

"నీకు రోజుకి ఎంత మిగులుతుంది?"

"ఒక్కోటి ఎంతకు అమ్ముతావు?"

"మేం నేర్చుకోవటానికి వీలుంటుందా?"

ఆ ముసలాయన ఒక్కో ప్రశ్నకి జవాబు చెబుతున్నాడు. కొద్దిసేపట్లో టీ వచ్చింది. రెండు చేతుల్తో గ్లాసు అందుకుని ఒక్కో గుక్కా తాగాడు. ఆ తర్వాత 'ఏక్‌తార' అందుకున్నాడు.

నే నలా నా బాల్యంలోకి పరుగులు తీసుకుంటూ వెళ్లాను.

అద్భుతమైన ఆనాటి జ్ఞాపకాలన్నీ వరసగా...

ఆ అమ్మాయి ఎవరై ఉంటుంది?

ఇతని కూతురు కాదు కదా...?

ఇంకా ఆమె ఆ సంగీతాన్ని వినిపిస్తూనే ఉందా?

నాకైతే అతన్ని అలానే కూర్చోబెట్టుకొని రాత్రంతా ఆ సంగీతంలో కరిగిపోవాలని ఉంది.

కానీ ఇది జీవితం...

సమయం దేనికోసమూ ఆగదు.

"బాబూ... నే ఎల్తా" అన్నాడు.

అవును కదూ! తను వెళ్లిపోతాడు. చిన్నతనంలో అయితే ఆ అమ్మాయి వెంట పరుగులు తీసుకుంటూ వెళ్లగలిగాను.

ఓసారి మాత్రం వెనక్కి తిరిగింది. నాకేసి చాలా అబ్బురంగా చూసింది.

"ఏంది బాబూ" అంది. నేను మాట్లాడకుండా ఆ అమ్మాయినే చూస్తూ నిలబడ్డాను.

మౌనంగా ఆమె 'ఏక్‌తార'ను అందించింది. తల ఊపి నవ్వింది...

నేను అసంకల్పితంగా అందుకొని ప్రయత్నం చేశాను.

అ దో రకం శబ్దం.

మరోసారి...

అప్పుడూ అంతే...

ఆపి ఆమె ముఖంలోకి చూశాను.

నన్ను చూసి ఎంత హాయిగా నవ్వేందని...

నే నలా చూస్తూ నిలబడ్డాను.

ఆమె నవ్వు కూడా సంగీతంలా ఉంది. ఎత్తయిన జలపాతాల నుండి నీళ్లు జారుతున్నప్పుడు ఎంత మనోహరంగా ఉంటుందో ఆమె నవ్వు అంత మనోహరంగా ఉంది.

రాళ్ల నడుమ దారి చేసుకుంటూ స్ఫటికంలా మెరిసే నీటి శబ్దం ఆ గొంతులో వినిపించింది.

"చంద్రంగాడు ఆ అమ్మాయిని ప్రేమించాడురా!"

ఒక్కసారిగా నవ్వులు...

అవును - ఆ వయసులో నాకు ప్రేమ గురించి తెలియదు. అయినా ఆ అమ్మాయిని ప్రేమించాను. ఇప్పుడూ ఈ ముసలతన్ని ప్రేమిస్తున్నాను. ఈ సంవత్సరా లన్నింటా నా కలల నిండా ఎవరో దేవత మెరుస్తూ...

తన చేతిలో 'ఏక్‌తారా' మీటుతూ, గానం చేస్తూ వెళ్తుంది. నేను ఆమె వెంట పరుగులు తీయా లనుకుంటాను. నా కాళ్లు కదలవు. ఆమెను గొంతెత్తి పిలవా లనుకుంటాను. నా పెదవులు విచ్చుకోవు.

అ సంగీతం మాత్రం వినబడుతుంటుంది. అలా అలా అది నాకు దూరం అయిపోతుంది. సాయంకాలాలూ... రాత్రులూ... ఏకాంతంలో నేను విహరిస్తున్నప్పుడు అ పాటే... నాకు వినిపిస్తుంటుంది. నా కేసి చిత్రంగా చూస్తున్నాడతను.

అవును కదూ...

తను వెళ్లిపోవాలి...

ఇప్పుడు ఇతని వెంట నేను వెళ్లలేను...

అవును నా చుట్టూ రకరకాల బంధనాలు...

జీవితం కోసం జీవితం ఏర్పాటు చేసినవి.

"రెండు ఇవ్వు" అన్నాను వది రూపాయలు అందిస్తూ, మెరుస్తున్న కళ్లతో అందించాడు. తిరిగి నెత్తిమీద తట్ట పెట్టుకున్నాడు. "వస్తానం డయ్యా" అనేసి రోడ్డుమీదికి వెళ్లాడు.

తిరిగి సంగీతం...

అలలు... అలలుగా...

నాలో ఒక్కసారిగా ఉద్వేగం...

ఏం... ఇప్పుడు అతని వెంట పరుగులు తీస్తేనేం...

ఇప్పుడు మాత్రం నేను బాలుడ్ని కాదా?

ఎవ రేమైనా అనుకుంటారనా?

అనుకుంటేనేం గాక...

అ సజీవ సంగీతంలో తడిసి ముద్దవటాన్ని మించి ఏం కావాలి! నన్ను నిశితంగా పరిశీలిస్తున్న నా మిత్రుడు అడిగాడు - "ఈ ప్రపంచంలోకి వస్తావా?" ఉలిక్కిపడ్డాను.

"ఎందు కవి... రెండు అనవసరం కదా!"

"ఇద్దరు పిల్లలు కదా! చెరొకటి."

"వాళ్లకు ఒకటి సరిపోతుంది కదా!"

"సరిపోతుం దనుకో కానీ ఇద్దరికీ చెరొకటయితే బాగుంటుందని."

"మీ పిల్లలకు సంగీతం వచ్చా?"

"రాదు."

"పోనీ నీకు వాటిని 'ప్లే' చేయటం వచ్చా?"

"రాదు."

"మ రెందుకు రెండు కొనటం... అసలు నీకు తెలుసో. తెలియదో... వాళ్ల చేతుల్లో బాగానే ఉంటాయి. మన దగ్గర కొస్తే మోగవు. సాయంకాలం ఓ గంటలో వాటిని ఎందుకూ పనికిరాకుండా చేస్తారు పిల్లలు."

"నిజమే!"

"మ రెండు కవి కొనటం... అందులోనూ అతన్ని తీసుకొచ్చావు. చాయ్ తాగించావు... వది రూపాయల కాయితం అందించావు. ఇదంతా ఎందుకు... నాకు తెలియక అడుగుతున్నా..."

"ఏదో నా పిచ్చి నాది. వదిలెయ్యకూడదూ."

"లేదు. నేను తెలుసుకుందామని" అన్నాడు.


నే నతని ముఖంలోకి చూశాను.

తను ఎప్పుడూ 'ఎకనామిక్స్' గురించి మాట్లాడతాడు. అయినా కూడా తనకీ కొన్ని బలహీనత లున్నాయి.

తనకి కొందరు అభిమాను లున్నారు.

అ హీరో - అ హీరోయిన్ నటించిన సినిమాకు మొదటి రోజు వెళ్లాల్సిందే. అవసరమైతే బ్లాకులో టిక్కెట్లు కొనుక్కొని మరీ వెళ్తాడు.

అ. ముక్క తనతో అంటే... "అవును బాబూ!




మాది 'చీప్ క్రేజ్' మరి నీది ఏమిటని" అంటాడు.

నాది అలాంటిది అవునో, కాదో నాకు తెలియదు.

ఈ విషయం మీద తనతో వాదించాలని కూడా నేను అనుకోవటం లేదు.

ఇదంతా నా వ్యక్తిగతం...

అలా అని చెప్పి అతన్ని పూర్తిగా తిరస్కరించి, నిర్మొహమాటంగా అ ముక్క చెప్పలేను. అ ముసలతని వెంట నేను నడిచి వెళ్లలేకపోవటానికి ఏ కారణా లున్నాయో ఇప్పుడు అలాంటివే...

"చూడు రావ్! నువ్వు ఆర్థిక శాస్త్రం గురించి అడుగుతున్నా వనుకుంటా. అయితే నువ్వు చెప్పిన వన్నీ నాకు తెలుసు. అవి కొద్ది గంటలలోనే పాడైపోతాయి. అవి మనకు చేతకాదు. అయినా సరే, ఎందుకు తీసుకున్నానో తెలుసా... విలువ కట్టలేనంత తృప్తిని అ సంగీతం నా కందించింది. అ మట్టిమనుషులు అందించారు. 'ఏక్‌తారా'ను చూస్తుంటే నేను నా బాల్యంలోకి వెళ్తాను. అ సంగీత పరికరాలను చూసి నా పిల్లల్లో నేర్చుకోవాలనే తపన రగిలితే నా కంతకంటే ఏం కావాలి. అవును. అవి చెడిపోతాయి. చెడిపోకుండా శాశ్వతంగా ఏముంటాయి రావ్? మనిషికి ఏది ఆనందం కలిగిస్తుందో... ఏది అనుభూతి నిస్తుందో దానిమీద అతను ఖర్చు చేస్తాడు."

వెంకటేశ్వర్రావు నవ్వాడు.

"బాగా చెప్పావయ్యా" అని నవ్వుతూనే లేచి బయలుదేరాడు.

అ నవ్వులో నన్ను చూసి జాలిపడుతున్న రేఖలు...

నా ముందున్న 'ఏక్‌తారా'లు మౌనంగా ఉన్నాయి.

నా కెందుకో అ అమ్మాయీ - ముసలతనూ గుర్తొచ్చారు.

"ఎంతటి నిరాదరణకు గురైనా... ఈ సంగీతాన్ని వీ రెలా బతికించగలుగుతున్నారు?

సంవత్సరాల నుండి...

దశాబ్దాలకు...

తరాల నుండి

తరాలకు

ఈ సజీవ సంగీతాన్ని అందిస్తున్నందుకు...

నిలబెడుతున్నందుకు...

అ సంగీతపు అభిమానిగా


నేను ఏం చేశాను? రెండు 'ఏక్‌తారా'లను తీసుకోగలిగాను.

కనీసం ఇలా చేయగలిగినా...

అ తృప్తితో... శతాబ్దాల పర్యంతం

'ఏక్‌తారా' రాగాలు వినిపిస్తూనే ఉంటాయి.

●



**జగమేమాయ**

"ఏరా రాజు! ఇన్ని దెబ్బ లెక్కడ తగిలాయిరా?" కట్లతో పడి ఉన్న తన మిత్రుడిని చూసి ఆశ్చర్యంగా అడిగాడు రమేశ్.

"రాణిని పెళ్లి చేసుకోనన్నందుకు, ఇంట్లోని వస్తువులన్నీ నా మీద గిరవాటేసిందిరా" బాధగా చెప్పాడు రాజు.

"మొదటి వస్తువు విసిరినప్పుడే పరిగెత్తుకు రావచ్చు కదా?"

"ఓ! రావచ్చు కానీ, నాకు కావలసిన గోల్డ్ చైన్ వాచ్ విసిరేదాకా ఆగేసరికి ఇంత హంగామా అయింది."

ఎస్. జి. శేషాద్రి [పావగడ]